REGD. NO. A. 40

15-1-54 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 3 |
|---|---|---|

## సాంకేతికంగా అత్యున్నత స్థాయి నందుకున్న 'చంద్రహారం'

విజయావారి చాల్లచిత్రం 'చంద్రహారం' సాంకేతికంగా అత్యున్నతస్థాయి నందుకోవడం మన తెలుగువారు గర్వించదగిన విషయం. కథలో అంత పటుత్వం లేకపోవచ్చు గాని, చిత్రంలో ప్రతిఅడుగు అవసరమైన కృషితో తయారైనదని చెప్పవచ్చు. ఫోటోగ్రఫీ, కళ యీ చిత్రంలో విలక్షణమైన సహజ వాతావరణాలను సృష్టించాయి. చంద్రునిదా-కళాకళ నృత్యం, ఇంద్రసభ, దేవకన్యల నివాసం ప్రత్యేకంగా చెప్పుకోదగినవున్నవి. ఫోటోగ్రఫీ, కళలతో సంగీతంపోటీ పడివుండవలసి పోవచ్చుగాని, ఘంటసాల యీ చిత్రంలో కమ్మని గాత్రము సంగీతాన్ని అందించారు. సాంకేతికంగా ఇంత ఉత్తమమైనదాన్ని అందించి దక్షిణ దేశ చిత్రపరిశ్రమకు గౌరవాన్ని చేకూర్చిన నిర్మాతలు నాగిరెడ్డి, చక్రపాణి గార్లను అభినందిస్తున్నాము.

# మంత్రివర్గానికిగండంతప్పి, మూడేళ్లుస్థిరపడ్డట్లే!

# రాజధానిప్రశ్న తేలకపోగా, నష్టానికి గురియైన లోక్‌పార్టీ!

## మంత్రివర్గ క్రొత్తసూచన మరెంత అలజడిని కలుగ జేస్తుందో?

రాజధాని ప్రశ్నపై నాల్గవసారి మంత్రివర్గపార్టీకి విజయం లభించింది. మొన్న 8 తేది జరిగిన ఓటింగులో అయిదు ఓట్లు ఆధిక్యంగా సంపాదించుకోడంతో ప్రకాశంగారి మంత్రి వర్గానికి దినగండం తప్పిపోయి, మూడేళ్ల ఆయుష్షు స్థిరపడ్డట్టు భావించుకోవచ్చునేమో.

మంత్రివర్గానికి నాల్గవ విజయం లభించగా లోక్‌పార్టీ నలుగురు సభ్యులను కోల్పోవలసి వచ్చింది. రాజధాని ప్రశ్న తేలకపోగా, నష్టానికి గురియైనవారిలో లోక్‌పార్టీ, ప్రతిపక్షలకు అనుకూలంగా ఓటుచేసిన ముగ్గురు కాంగ్రెస్ సభ్యులున్నారు. ఏమైనా నైతికంగా తమ ధర్మాన్ని తాము నిర్వర్తించామనే సంతృప్తి లోక్‌పార్టీ నాయకులలో ద్యోతకమౌతుంది.

కొంతకాలం నుంచి, రాజకీయంగా - తాత్కాలికంగానైనా - ప్రశాంతత ఏర్పడింది. రాజధాని ప్రశ్నతో ప్రజలేగాదు, [illegible] కూడా విసిగిపోయినట్లుగా తోస్తుంది. అందువల్లనే యీ సమస్య తిరిగా చర్చకు రాకుంటే బాగుండును రా భగవంతుడా అని నానావర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కాని నిన్న, మొన్నటి పత్రికల వార్తలను గమనిస్తే, యీ సమస్య మరొకసారి చర్చకు వచ్చేటట్లు కనిపిస్తుంది. ఈ దఫా యీ ప్రశ్న ప్రతిపక్షాలనుండిగాక, ప్రభుత్వ పక్షంనుండే ప్రతిపాదించబడవచ్చు. ముఖ్యమంత్రి ప్రకాశంగారు శాసనసభలో ప్రకటించినట్లు, రేపు బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం కొత్తసూచన చేయవచ్చు. శాశ్వత రాజధాని విశాఖపట్టణాన్ని, హైకోర్టును కర్నూలు ప్రభుత్వం ప్రతిపాదించవచ్చునని రాజకీయవర్గాలు ఊహిస్తున్నారు. అంటే మొన్న ప్రతిపక్షాలు కోరినట్లు రాజధానివిషయమై ఒక ప్రకటన చేయుటకు అడ్డువచ్చిన విశాలాంధ్రగాని, ఫజలాలీ కమీషన్‌గాని మంత్రి వర్గం యీ క్రొత్తసూచనకు ప్రతిబంధకం కాబోవడం లేదన్నమాట! విశాలాంధ్ర ఏర్పడు తుందనే నమ్మకంలేని యీ పరిస్థితుల్లో, దాని కోసం వేచివుండుటకు నిశ్చయించకుండా, యీ పాటికైనా శాశ్వతరాజధాని విషయం ఒక నిర్ణయానికి చేయ ప్రయత్నిస్తున్నందుకు ప్రకాశం గారిని, సంజీవరెడ్డిగారిని మేమభినందిస్తున్నాము.

● కొరత ఆఖరు పేజీలో

## గవర్నరు పర్యటన

### ★★★ సమీక్ష ★★★

గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేది సంచారకార్యక్రమం 9 తేదినుండి 12 తేది వరకు నాలుగురోజులపాటు జరిగింది. దాదాపు జిల్లాలో 400 మైళ్ళు పర్యటించారు.

ఈ పర్యటనక్రిందకు రాపూరు, గూడూరు, నెల్లూరు, కోవూరు, ఆత్మకూరు, కావలి తాలూకాలువచ్చాయి. అంటే దాదాపు సగం జిల్లాలో ఆయన పర్యటన జరిగిందన్నమాట. గవర్నరుగారి యీ సంచారంలో ముందులంతో చూడదగిన ప్రదేశాలన్నీ కలిసివచ్చాయి. కాని ఏ గవర్నరూపోని ఉదయగిరి, దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతం యీదఫాకూడా తప్పిపోయింది. ఒక్కరోజు ఆ ప్రాంతాలకు కార్యక్రమం నిర్ణయించివుంటే, త్రివేదిగారి యీ సంచారం పరిపూర్ణంగా వుండేది. ఏమైనా గవర్నరు సంచారం తర్వాత (1946లో) చెప్పుకోదగిన పర్యటన యిదిగానే వుంటుంది. అందులో జిల్లాకుప్రాణప్రదమైన సోమశిలడాం నిర్మాణ ప్రదేశాన్ని స్వయంగా గవర్నరు పరిశీలన చేయడం గమనించదగివుంది. డాం నిర్మాణానికి ప్రకృతి సమకూర్చిపెట్టిన సౌకర్యాలను తిలకించినందున జిల్లాకు ఎంతో ఉపకారం జరగగలదని ఆశించవచ్చు.

◆ ◆ ◆

ఇదివరకు గవర్నర్ల పర్యటనలకు, యీదఫా త్రివేది సంచారానికి చాల తేడా వుంది. యిదివరకు గవర్నర్లు సాంప్రదాయ ప్రకారం పర్యటనలు జరిపేవారు. జిల్లాలలో ముఖ్యమైన వారిని పరిచయం చేసుకొనేవారు. కాని త్రివేదిమాత్రం ప్రదేశాలను చూడడానికే కాకుండా, పరిస్థితులను సమగ్రంగా తెలుసుకొనుటకు సంచారం సాగించారు. అరసై సంవత్సరాల వయస్సువుండికూడా, యువకునిలాగా చకచక పనిగట్టి అన్నివిషయాలు ఆకళింపు చేసుకున్నారు. ఆయన యీ "స్టేటూర్"కు తగ్గట్టుగానే సంచార కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆయన వుపన్యాసాలు యిచ్చేదానికంటే, వివిధ విషయాలను తెలుసుకొనుటకే యీ అవకాశాన్ని వినియోగించుకున్నారు. రాష్ట్రపాలనా బాధ్యత వహించిన పదవిలో తెలుసుకోవడం అవసరమనే ధోరణి ఆయన కార్యక్రమంలో కనిపించింది. ఆయన త్రివేది సివిల్ సర్వీస్‌కు చెందినవారు. ఆయనలో పరిపాలనా సామర్థ్యం కనబడుతుంది గాని, వాక్చాతుర్యం కనబడదు. అందుచేత

● కొరత 7 పేజీలో



నెల్లూరుజిల్లాలో నాలుగురోజులపాటు పర్యటించిన గవర్నరు త్రివేది

[పర్యటన వివరాలు 4, 5, 8, 12 వ పేజీలలో]


సారథివారి 'అంతామనవాళ్లే'లో ఒక సన్నివేశం


జెమినీవారి 'రాజీ-నాప్రాణం' అన్న చిత్రంలో ఒకదృశ్యం

# చిత్రాలు ఆర్థికంగా, సాంకేతికంగా విజయవంతం కావాలంటే దర్శకుడేమిచేయాలె?

**ఈరచన కేవలం పాఠకుల కోసమేకాదు: మనదర్శకుల కొరకుకూడా!**

★★ మల్హార్ ★★

## దీనికంతకీ - ఒక్కటేకారణం

చిత్రనిర్మాణానికి ఉపయుక్తమైన అన్ని ముఖ్యాంగాలను గురించీ- దర్శకుడికి క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. ఛాయాగ్రహణం, శబ్దగ్రహణం, కూర్పు, కళ, సంగీతం, నటన, భాష - ఇన్నిటిలోనూ దర్శకుడికి పరిజ్ఞానం కావాలి. అంతేకాక దర్శకుడి మేధ కొత్తదనాన్ని నిత్యం కోరేదిగాను, వాస్తవికతకి ప్రాధాన్యత నిచ్చేదిగాను, మనస్తత్వ పరిశీలన చేసేదిగాను, అనుభవన్నదాన్ని ఆచరణలో పెట్టేదిగానూ ఉండాలి. తన ఊహల్ని అర్థంచేసుకోలేరని- తన నిర్మాతలకి [illegible] ఓడుకోకుండా ఉండాలి.

ఫిల్ము వ్యాపారవిషయాలనుకూడా దర్శకుడు బాగ ఎరిగినవాడవాలి. అప్పుడుగాని, ఆదర్శకుడిచేతికింద తయారయిన చిత్రం అటు పారిశ్రామికంగానూ, ఇటు కళాత్మకంగానూకూడా విజయాన్ని అందుకోలేదు. చిత్రనిర్మాణానికి కావలసిన అన్ని ముఖ్యాంగాలపై అజమాయిషీ సంపాదించి విజయుడవడానికి. పర్ఫెక్ట్ ప్లేనింగ్ అవసరం. ప్రతి చిన్న వస్తువు, అవసరానికి అందుబాటు అవడానికి తగిన వసతుల్ని ఏర్పరచుకోవాలి. తనకి ఛాయాగ్రహణం తెలుసునుకదా అని, తనే ఆ పనిని నిర్వహించేందుకు సిద్ధపడకూడదు. అలాగే ఎడిటింగ్, రచన, నటన మొదలైన విషయాల్లో కూడా తనే దూరకూడదు.

ఇవన్నీ అందరికీ తెలుసు. అయినా ఒక్కరూ ఆచరించరు. సెట్ మీద డైలాగులు చెప్పించడం, అక్కడే రిహార్సిల్సు చేయించడం, స్క్రీన్‌మీదే కాస్ట్యూమ్స్ గురించి ఆలోచించడం, తియ్యబోయే 'షాట్' గురించి యోచించడం. చాలా మందికి అలవాటే అని నేను వేరే చెప్పనక్కర్లేదనుకుంటాను. దీనికంతకీ ఒక్కటే కారణం. ఫిల్ము వ్యాపారమూ, సాంకేతిక పరిజ్ఞానమూ

# చిత్రంలో దర్శకుని స్థానం

మొత్తిగాలేని ప్రొడ్యూసర్లు ప్రస్తుతం ఫీల్డులో ఉండడమే కారణంగా - దర్శకుల ఆటలు సాగుతున్నాయి. కులతత్వాభిమానమూ, ఫేవరిటిజమూ ప్రొడ్యూసర్లలో నశించడం - మంచి దర్శకుల్ని ఎంచుకోడానికి, సత్తావున్న నటీనటుల్ని తీసుకోడానికి, చక్కని చిత్రాన్ని తియ్యడానికి సహకరిస్తుంది.

## బ్లూప్రింట్ కావాలి

టెక్నీషియన్సుతోను, రచయితతోను, నటీనటులతోను, కథావిధానంగురించీ పాత్రోచిత చిత్రణగురించీ, సన్నివేశాలనుగురించీ బాగా చర్చించి, అందరి అభిప్రాయాల్ని దర్శకుడు ఆకళింపుచేసుకొని. ఒకనిర్ణీత అభిప్రాయానికి వచ్చి, ఆ తర్వాత చిత్రాన్ని ప్రారంభించడం చాలా మంచిదంటాను. బ్లూప్రింట్ లేనిదే ఇల్లుకట్ట ప్రయత్నించడం ఒక వెర్రితనం. అంతేత తియ్యబోయే చిత్రంయొక్క పూర్తి

## దర్శకుడి 'మేధే' 'స్క్రీన్‌ప్లే'

రచయిత సృష్టించిన సన్నివేశాలను సెల్యులాయిడ్‌లోకి మలచడాన్నే 'స్క్రీన్‌ప్లే' అంటాం. 'స్క్రీన్‌ప్లే'ని పరిపూర్ణతతోనూ తయారుచేయడం కోసం దర్శకుడు అవసరం. 'స్క్రీన్‌ప్లే'ని ఉత్తమతర విధానంలో నడపగలిగినవాడే- దర్శకుడు. విజయవంతం అయిన చిత్రాన్ని అందించగలుగుతాడు. స్క్రీన్‌ప్లే గొప్పతనం అంటే దర్శకుడి 'మేధ' అన్నమాట! దీన్ని నడపడంలో దర్శకుడు మెళుకువలు చూపించడమే కాక, కొత్తపోకడలు పోయి, వాస్తవానికి ప్రాధాన్యతనిస్తూ చిత్రం చి- [illegible] ఇతివృత్తంలోకి [illegible] పోవాలి.

## విశ్వరూపుడై ఉండాలి.

కథకి కావలసిన పాత్రలకి తగిన ఆర్టిస్టుల్ని నిర్మొహమాటంగా ఎన్నుకొని, పుష్టికరంగా పాత్రలు ఉండేటట్లు దర్శకుడు కృషి చెయ్యాలి. ఈ కృషి లోపించిందంటే — చిత్రంలోని పాత్రలకి రూపభంగం కలిగితీరుతుంది. ఒక్క రూపభంగం కాదు కళంకంకూడా ఏర్పడుతుంది.

ఒకేఆర్టిస్టు అన్ని పాత్రలకీ తగడని తెలిసినా - అభిమానం వున్నందున వాళ్ళకే - తాను తీస్తున్న అన్ని చిత్రాలలోనూ ఛాన్సు ఇప్పించడం దర్శకుడులాంటి బాధ్యతాయుత వ్యక్తి చెయ్యాల్సినపని కాదు. ఇలా సంచరించిన మనిషిని 'దగుల్బాజీ' అని అనడం తప్పు కాదు. దర్శక బురఖాలో ఉన్న ఇలాంటి

# తెలుగు దర్శకుల ధర్మం

స్వరూపం గురించి- చిత్రనిర్మాణానికి సంబంధించిన అన్ని సాంకేతికశాఖల నిపుణులతోనూ- చర్చించడం ఎంతో మంచిది. ఆ విధంగా దర్శకుడు వ్యవహరించిననాడు- చిత్రానికి స్టేండర్డు పెర్ఫెక్షన్ తప్పకుండా వచ్చితీరుతుంది. దర్శకుడు ఇలా వ్యవహరించేటట్లు- ప్రొడ్యూసరు ప్రోత్సహించాలి. ఇక్కడ ఒక్కవిషయం వ్రాయకుండా ఉండలేకపోతున్నాను. నిజానికి మన ప్రొడ్యూసర్లు ప్రొడ్యూసర్లుకారు. అయితే ఎవరూ అని ఎవరైనా ప్రశ్నిస్తారని నేను యథాతథంగా చెప్తున్నాను. మన ప్రొడ్యూసర్లు ఒట్టి ఫైనాన్సియర్లు!

దగుల్బాజీలు బయటపడకపోతే - చిత్రసీమ రాణించదు. ఇతివృత్తంలోని అన్ని పాత్రలు సహజంగా సరియైన అంతస్తులో ఉండడంతో సం- తృప్తికరమైతే, ఆర్టిస్టు ముందు తనే నటించి చూపించగలడానికి దర్శకుడు సన్నద్ధుడు అయి ఉండాలి. అన్నిపాత్రల సంభాషణల్నీ 'ఎఫెక్ట్'గా తానే చెప్పగల స్థితిలో దర్శకుడు 'సెట్స్'మీద నిలబడాలి.

ప్రదర్శనదృష్ట్యా సన్నివేశాలను 'షాట్'కి తీసుకు వెళ్ళడానికై - దర్శకుడు ఫోటోగ్రఫిక్ ఏంగిల్సును కెమెరామెన్‌తో చర్చించాలి

● [illegible] 11 వ పేజీ[illegible]

# ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, స్పష్టమైనవిగా వుండవలెను. —సం. జ. రై.

• • •

ఏ. కోటిరెడ్డి — సూళ్లూరుపేట

ప్ర: ఏమండీ ఈనాటి నిర్మాతలు 'ప్రెస్‌షో'లని ఇవ్వడం మానుకున్నారే కారణం?

జ: పిరికితనంవల్ల! లేకపోతే, తమ చిత్రంమీద, తమ కృషిమీద నమ్మకం లేకపోవడంవల్ల.

* * *

ప్ర: దుఃఖానికి సంబంధించిన సన్నివేశాలను చిత్రంపొడుగునా పెడితే - అది బాక్సాఫీసు హిట్ అవుతుందంటాను. మీరేమంటారు.

జ: హాలు ఖాళీఅవుతుందంటాను.

* * *

వి. రామయ్య — కనిగిరి

ప్ర: సినిమాలలో పండితుడు చాలా అసహజంగా కనిపిస్తాడేం?

జ: అసహజ పండితుడు అలాగే కనిపిస్తాడు.

* * *

ప్ర: ఒకే చిత్రంలో కొన్ని కొన్ని దృశ్యాలలోని మేకప్ ఎంతో బాగుంటాయి. మరి కొన్ని దృశ్యాలలోని మేకప్ ఏడిచినట్టు వుంటాయేం?

జ: అవి స్టుడియో మేకప్. ఆ ప్రతిభ అంతా ఆ చిత్రం తాలూకు కళాదర్శకుడిదే. బాగుండే మేకప్ ఔట్‌డోర్‌లో తీసిన అసలు మేకప్.

* * *

ప్ర: సినిమాలలోలాంటి జాకెట్లు తొడుక్కునే స్త్రీలున్నారా?

జ: లేకేం! ఎరిస్టోక్రేట్ ఫేషనబుల్ బుల్‌బుల్ లేడీస్ వున్నారు.

* * *

యం. పీరన్న — నెల్లూరు

ప్ర: శాంతి లక్ష్యాన్ని అందుకున్న ఆత్రేయ 'విశ్వశాంతి'ని చిత్రంగా ఎందుకు తియ్యకూడదూ?

జ: తియ్యాలి. ఇవాళ కాకపోతే రేపు!

# సోమశిల నిర్మాణానికి ప్రథమావకాశమివ్వాలి

గవర్నరు త్రివేది !! శేరి సోమశిల విద్యే సిని నింప్యంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ తరఫున ఒక నివేదిక సమర్పించబడి ది. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతుల చేత ప్రాము ఖ్యతను, అవసరాన్ని గూర్చి గవర్నరుగారికి వివరించారు వారు సమర్పించిన నివేదికను దిగువ యిస్తున్నాము. —సం. ఆ. రై.

వర్షాధారంతో వున్న చెరువులద్వారా గాని, ప్రాజెక్టుల క్రింద గాని కొంత సాగు య్యి, కొంత సాగుకాకుండా నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు, రాపూరు, వెంకటగిరి, నాయుడు పేట, గూడూరు, నెల్లూరు, కోవూరు, కావలితాలూకాలలో విస్తారమైన ధాన్య పొలములు పెన్నానది నీటిని ఎక్కువ వుపయోగానికి తీసుకురావలసిన అవసరం ఎంతో కలదు.

నెల్లూరు, కోవూరుతాలూకాల కొన్ని ప్రాంతాలలో ప్రాజెక్టు క్రింద సాగయ్యే భూమి 1,76,000 ఎకరాలుమాత్రమే పెన్న కు దక్షిణతాలూకాలలోను కావలి, ఆత్మకూరు తాలూకాలలోను, ఇంకా సాగుకావలసిన భూమి షుమారు 7,00,000 ఎకరాలున్నది. ఈ ప్రాంతంలో వర్షపాతం షుమారు 15 నుండి 30 అంగుళాలమాత్రమే. కొన్ని శతాబ్దాలుగా వుంటూవున్న వర్షాధారంగల చెరువులు మిట్ట తేలిపోయి, లేక మరమ్మతులు చేసి నప్పటికీ వుపయోగపడకుండాయున్నవి. పెన్నా నది వరదలు అస్థిరముగావుండి సాగుబడికి నమ్మకముగాలేకుండావున్నవి. ఈ ప్రాంతములోని భూమి సారవంతమైనది. కొండలు, అడవులతో నిండిన భాగాలుతప్ప తక్కిన భూమిఅంతా దాదాపు సాగుక్రిందికి తీసుకొనిరాబడియుండి. భూమియందే వ్యవసాయదారులున్నారు. సాంప్రదాయకమైన సాంప్రదాయములు అందరికీ తెలిసినట్టివే. మరేయితర నిర్మూలన చర్యలపై గాని, ప్రత్యేక రహదారుల నిర్మాణానికి గాని వ్యయంచేయవలసిన అవసరంలేదు. నూతనంగా వ్యవసాయయోగ్యం కావలసిన భూమి బహు కొలదిమాత్రమే. ఈ ప్రాంతంలో వ్యవసా యాభివృద్ధి కార్యములకు కూలీలను బయట నుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరంలేదు.



పశ్చిమ బెంగాలులోని కుమార్‌పూరు కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రదేశంలో మందుచల్లి పైర్ల తెగుళ్లను నివారిస్తున్నారు.

## గవర్నరు శ్రీ త్రివేదికి సోమశిలసంఘం నివేదిక

భూమి, పెన్నానదినీరు బలవత్తరమైన యీ ఆహారోత్పత్తికి ప్రధాన కారణాలు.

"ఉత్తర పినాకిని" (శివుని బాణములోని భాగం) అని పిలువబడు పెన్నానది మైసూరులో నందిదుర్గ పర్వతాలలో జనించుచున్నది. అచ్చటనుండి 25 మైళ్లు ప్రవహించి ఆంధ్ర రాష్ట్రములో ప్రవేశించుచున్నది. దాని మొత్తం పొడవు370 మైళ్లు దాని కాచ్‌మెంటు ప్రాంతం 19,352 చదరపుమైళ్లు దానికి అనంతపురం జిల్లాలో జయమంగళి, చిత్రావతి, తూర్పుకనుమలకు పశ్చిమాన కడపజిల్లాలో కుందేరు, పాపఘ్ని, సగిలేరు, చెయ్యేరు, నెల్లూరుజిల్లాలో బొగ్గేరు, బీరాపువేరులాంటి ప్రధానమైన వుప

అడుగులు కనుసగా సముద్రమట్టానికి ఎత్తుగానున్నాయి. ఈ ఎత్తు లెవల్‌లో కదిలిన వర్షపు నీరు అంతా కొన్ని వుపనదులద్వారా సులభంగాను, ఏమాత్రం వృథాగాకుండా పెన్నానదిలోనికి ప్రవహిస్తుంది. ఈ నది ప్రవాహామునకు అడ్డకట్ట ఆ నీటిని వినియోగపరచుకోగలిగితే, ఆ నది ప్రవహిస్తున్న మెట్టభూములు, కరువుప్రాంతములకు ఎంతో వుపయోగకారి కాగలదు. పెన్నానది

"ఆకాశగంగములనది" యని పిలువబడుచున్నప్పటికి, యీ నదినీటిని వినియోగపరచుటకు తక్కువ ఏర్పాట్లు చేసికొని, వున్ననీటిని కట్టుదిట్టంగా సక్రమం చేయుంచి, తుంగభద్ర, కృష్ణానదుల నీటితో జతపరచినట్లయితే, నెల్లూరు జిల్లా వెనుకబడిన ప్రాంతములలో కొన్నింటికి నవజీవనం కలిగించుటకు, యీ నది "జీవనది"గా మారిపోగలదు. ఆంధ్ర పొద్దులనుదాటి ఏతన్మా లేనందువల్ల, నెల్లూరుజిల్లా హద్దులనుదాటి ఏ కొలదిమాత్రమే - ఆకేరు, ఎగువపెన్న (6000 ఎకరాలు), మధ్యపెన్న (8000 ఎకరాలు) క్రైర వానితిప్ప (6000 ఎకరాలు) నిర్మాణములో నున్నవి. 1000 ఎకరాలు, దానికన్నా తక్కువ

● 10 వ పేజీలో

## నిర్మాణంలో రైతుల సహాయం వుండగలదని హామీ

అల్లుగారి సకాలంలో వర్షాలులేనందువల్ల నిరు ద్యోగం పొల్పడిన యీ ప్రాంతపు రైతులు పనిపాటులకొరకు రాష్ట్రేతర ప్రాంతాలకు ఆహారాలములందు వలసపోవుచున్నారు. రైతుల ఋణభారం పెరిగిపోవుచు నేయున్నది. వారికి జీవనాధారం లభించుటలేదు; కొను గోలు శక్తి తగ్గిపోవుచున్నది. పారిశ్రామిక తరితర వృత్తులేమీలేవు. సమృద్ధిగనిన నీటివనరుల సౌకర్యాలేర్పరచి యీ భూములను సద్వినియోగపరచి యీ ప్రాంతములను అభివృద్ధిపర చినచో దేశంలో విద్యుం కొరతగాయున్న సంద ర్భంలో ఆహారపదార్థముల వుత్పత్తికి తోడ్పాటు కాగలదు నెల్లూరువిద్యుం ఎక్కువ ప్రసిద్ధికరమైనందున ప్రఖ్యాతికెక్కినట్టిది. ఈ బియ్యానికి దక్షిణ భారతదేశంలోని తమిళ జిల్లాలలో ఎక్కువ గిరాకీకలిగి సులభంగా అమ్మకం కాగలవు. ప్రత్యక్షంగా నెల్లూరు

నదులు కలవు. నెల్లూరుజిల్లాలో వట్టువడుచున పెన్న ప్రవహిస్తూ తన దిగువభాగంలో నెల్లూరు కోవూరు తాలూకాలను విభజిస్తున్నది. పెన్నకు అడ్డంగా సంగం, నెల్లూరువద్దకట్టిన ఆనకట్టలు, కనిగిరి రిజర్వాయరు (6392 మి. ఘ. అ. నుండి 4767 మి. ఘ. అ. లకు తగ్గిపోయింది) కు, సర్వేపల్లి రిజర్వాయరు (1339 మి. ఘ. అ) కు, నెల్లూరుచెరువు (836 మి. ఘ. అ నుండి 800 మి. ఘ. అ. లకు తగ్గిపోయింది) కు నీరు సరఫరా చేస్తాయి. పెన్న కాలువలక్రింద 1,76,000 ఎకరాలు సాగవుతాయి. ఈ కాలువల ప్రక్యా నికి పెట్టిన పెట్టుబడి 7 లక్షల రూపాయలు మాత్రమే.

ఆంధ్రలో పెన్నానది ప్రవేశించేచున్నటి నది అడుగుభాగం సముద్రమట్టానికి + 2000 అడుగులఎత్తు; తుంగభద్ర + 1520 అడుగులు; కృష్ణానది + 710 అడుగులు; గోదావరి + 180



# ఆంధ్రరాష్ట్రంలో పరిశ్రమలు, ఖనిజసంపదాభివృద్ధి

## ప్రత్యేక పరిశ్రమల డైరెక్టరును నియమించనున్నామని గవర్నరు ప్రకటన

కోరారు. గవర్నరు సన్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచూ యీ క్రిందివిధముగా సంభా షించారు.

"మీ సన్మానమునకు నా ధన్యవాదాలు. కాని మెండటంకే నా బద్ధమంచి ఎక్కువ ఆశించ వద్దని చెప్పినందుకు క్షమించాలి. ప్రజల మనోగతములను, అవసరములను, వారి సాం స్కృతిక ఆర్థిక జీవనములనుగురించి తెలుసు కోవటకు నేను రాష్ట్రంలో పర్యటన చేస్తు న్నాను. నూతనాంధ్రప్రజల అవసరములను వారి స్వయంకృషిపై ఆధారపడి సమకూర్చుకో వలసిందిగా కోరుచున్నాను. సిద్ధాంతములు, నియమములప్రకారం ప్రభుత్వం చేయగలిగేది చేస్తుంది నూతనాంధ్రప్రజలు సౌభాగ్యవంతులని విన్నాను. వారి సౌభాగ్యాన్ని యితరులకు కూడా పంచితే దేశం సుభిక్షంగా ఉండగలదని చెప్పారు.

◆ ◆ ◆

### గవర్నరుకు మైకాసంఘముల విన్నపము

10 తేది ఉ॥ 11 గంటలకు గూడూరు ఎస్. ఆర్. ఎ. టాకీసులో మద్రాసు మైకా అసో సియేషన్ తరఫున శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారు, నార్త్ ఇండియా మైకా మైన్ ఓనర్సు అసోసియేషన్ తరఫున శ్రీ తిక్కవరపు రామి రెడ్డిగారు వినతిపత్రములను చదివి సమర్పించారు. ఈ రెండు సంఘములవారున్నూ మైకా ఎగు మతులు పడిపోయినవని, అందువల్ల మైకాగను లను మూసివేయవలసివచ్చినదని, కేలకులో నిరుద్యోగం ఏర్పడిందని, కావున ఎగుమతుల సౌకర్యం కలుగజేయవలసినదనిన్నీ, గూడూ రులో మైనింగ్ స్కూలును స్థాపించవలసినది గాను, మైకాగనులకు సప్లయిచేసే విద్యుచ్ఛక్తి చార్జి రేట్లను తగ్గించవలసినదిగాను కోరారు. గవర్నరు సమాధానమిస్తూ "యిదివరకే ప్రపంచ మంతా మైకాగని (నా మైకా) ని, భారతదేశం దానిని చూచాను. మీకోర్కెలను సానుభూతితో పరిశీలిస్తాను. కొరియాయుద్ధవిర మణ అనంతరం ఎగుమతి పరిస్థితులు ప్రపంచ మంతా తల్లక్రిందులుగా నున్నవని, అందువల్ల ప్రత్యేకించి చేసేదేమీవుండదని చెప్పారు. మైనింగ్ స్కూలు సూచనను ఆలోచిస్తా మన్నారు. మైకాయజమానులు ఒక బలమైన సంఘంగా ఏర్పడి తగుసూచనలుగాని స్తే ప్రభు త్వం వాటిని శ్రద్ధగా పరిశీలిస్తుందని హామీ నొసంగిరి. ఆంధ్రలో ప్రత్యేకంగా పరిశ్ర మల డైరెక్టరు నొకరిని నియమించనున్నారని,

### నెల్లూరుజిల్లాలో గవర్నరు త్రివేది సంచారం

[4–వ పేజీ తరువాయి]

వారు పరిశ్రమల, ఖనిజముల అభివృద్ధినిమిత్తమై కృషి చేయగలరని చెప్పారు.

తాను పర్యటించినచోటల్లా ప్రజలలో ఉత్సాహం, ఉద్రేకం, ప్రేమాభిమానములు గోచరిస్తున్నాయని, అందుకై సంతోషిస్తున్నానని చెప్పారు. కాని వారిలో కష్టించి పనిచేయు వారే దేశసౌభాగ్యం, ప్రజలకు శ్రేయస్సు సమకూరగలరని చెప్పారు.

◆ ◆ ◆

### క్షయాసుపత్రి సందర్శనం

10 వ తేది మధ్యాహ్నం 4.30 గం॥ లకు గవర్నరు నెల్లూరు క్షయాసుపత్రిని సందర్శిం చారు. జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ సి. వి. హేమచంద్రరావు గవర్నరుకు స్వాగతంచెప్పారు. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు గవర్నరును పుష్పమాలాలంకృతులను గావించారు. టి. బి. సీల్ ఫండ్ కమిటీసభ్యులను, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని, క్షయాసుపత్రి డాక్టరులు శ్రీ యం. కృష్ణారెడ్డి, శ్రీ రాజగోపాలన్ గారు గవర్నరుకు పరిచయంచేయబడిరి. యుద్ధ్యశాలు, ఆపరేషన్ థియేటరు, స్పెషల్ వార్డు, స్త్రీల వార్డు, పురుషులవార్డు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాకు గవర్నరు సందర్శించారు. కమిటీ సెక్రటరీ మందూరు సుబ్బయ్యశ్రేష్ఠి గారు యుద్ధానంతర పునర్నిర్మాణ నిధినుంచి క్షయాసుపత్రికి కొంత ప్రత్యేక సహాయం కల్పించవలసినదిగా గవర్న రును కోరారు. ఆస్తి అప్పుల నిధులనాసంతరం గవర్నరు యీ విషయమై ఆలోచిస్తానన్నారు.

◆ ◆ ◆

### సంస్కృత కళాశాల సందర్శనం


10 తేది మ॥ 4.50 గం॥కు గవర్నరు సంస్కృత కళాశాలను సందర్శించారు. కళా శాలధ్యక్ష శ్రీ కాసికాల రామారావుగారు గవ ర్నరుకు స్వాగతంచెప్పారు. కళాశాల ప్రిన్సి పాలు శ్రీ హనుమచ్ఛాస్త్రిగారు సంస్కృత ములో స్వాగతపత్రం చదివారు.

◆ ◆ ◆

### బార్ అసోసియేషన్

10 తేది సా॥ 5.02 గం॥కు గవర్నరు బార్ అసోసియేషన్ సందర్శించారు. జిల్లా

● తరువాత 8 పేజీలో


డిస్ట్రిబ్యూటర్లు

ఆంధ్రా ప్రీమియర్ ఫిలిమ్స్ లిమిటెడ్, విజయవాడ    రాయలసీమ: నవయుగఫిలిమ్స్, విజయవాడ

హైదరాబాద్: సుందర్ పిక్చర్స్ సర్క్యూట్, సికిందరాబాద్    వివరాలకు: సారధిఫిలిమ్స్ లిమిటెడ్, మద్రాసు 17.

# కావలి కాలేజీ భవనాలకు గవర్నరు శంకుస్థాపన

(8 వ పేజీ తరువాయి)

గారి ప్రిన్సిపాలు శ్రీ రామానుజాచార్యులు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారలు గవర్నరుకు స్వాగతం చెప్పారు. శ్రీ రామిరెడ్డిగారు కావలి కాలేజి అధ్యాపకవర్గాన్ని, మానేజింగ్ కమిటీ సభ్యులను గవర్నరుగారికి పరిచయంచేశారు.

మద్రాసు స్టేటుకునింగర్ శ్రీమతి ఆర్. బాలసరస్వతి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు స్వాగతపత్రం చదివారు. ప్రిన్సిపాల్ శ్రీ రామానుజాచార్యులుగారు కాలేజిచరిత్రనుగురించి, దాని నిర్మాణమునకు సహాయపడిన వారి వదాన్యతను ప్రశంసిస్తూ, కాలేజి విద్యారంగం ఏవిధంగా తన వికాభివృద్ధి గాంచుచున్నదీ చక్కగా వివరించారు. గవర్నరు సభ్యానికి ప్రత్యుత్తరమిస్తూ తాను రైలులో ప్రయాణంచేస్తూ కావలి కాలేజి బిల్డింగును చూచానని చెప్పారు. దారిమార్గాన కాలేజి ప్రవేశించగానే పట్టణ సౌందర్యానికి తాను ముగ్ధుడనయ్యానని, బహుశా ఆంధ్రదేశంలో యీలాంటి చిన్న అందమైన పట్టణాన్ని తానెక్కడా చూడలేదని చెప్పారు. కాలేజిని చక్కని ప్రకృతి సౌందర్యాల వాతావరణంలో నిర్మించినందుకు తన సంతోషాన్ని ప్రకటించారు. ఇట్టి గొప్ప విద్యాసంస్థ నిర్మాణమునకు తోడ్పడిన వదాన్యశేఖరులకు, కావలి ప్రజలకు తన అభినందనలు తెలిపారు. మంచి కార్యాలెప్పుడూ ధన లోపంవల్ల దెబ్బతినరాదు అని గవర్నరు చెప్పారు. ఈ కాలేజీలలో విద్యనభ్యసించే విద్యార్థులనుండే మంచినాయకత్వం వృద్ధిపొంద గలదని తాను ఆశిస్తున్నానని, మన దేశానికి, రాష్ట్రానికి చక్కని నాయకత్వం అవసరమని, ఆ నాయకత్వంకూడా అన్ని తెగల్లోనూ వుండాలని, ప్రస్తుతం మనకు అనుసరించే దారి కనరాదని, ప్రతియొక్కరూ తమంతటతాము ఆలోచించి, స్వయంకృషి సాగించగల మనుషులై నాయకత్వం వహించగలిగినవారిగా రూపొందుతున్నారని చెప్పారు.

సుమారు 50 వేల రూపాయల నిర్మాణంతో శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు కట్టించియిచ్చిన టి. రామిరెడ్డి ఆర్ట్సుబ్లాకు భవనమును గవర్నరు శ్రీ త్రివేది ప్రారంభించారు. పెన్సిలు డ్రాయింగుతో గీచిన త్రివేది రూప పటమును కాలేజి ఫస్టుక్లాసు విద్యార్థి శ్రీ జె. దామోదరం గవర్నరుకు బహూకరించారు.

• • •

## గవర్నరుతో ఇంటర్వ్యూలు

12 తేది ఉ॥ 10.30 గంటలనుండి గవర్నరుతో ప్రత్యేక ఇంటర్వ్యూలు ఏర్పాటుచేయబడినవి. జిల్లాజడ్జి శ్రీ యస్. డి. కృష్ణారావుగారు, నెల్లూరు కాథలిక్ బిషప్పుగారు, కాంగ్రెస్ నాయకులు తుమ్మలచెర్ల రంగయ్య, యస్. గోపాలకృష్ణయ్య, బెజవాడ రామకృష్ణయ్య, పంగల్లు కోదండరామిరెడ్డిగారు, రామలింగేశ్వరాచార్యులు, వెన్నెలకంటి రాఘవయ్య, జి. సి. కొండయ్య, యం. యల్. ఎ., పి. వి. రాఘవయ్య, యం. పి., కమ్యూనిస్టు నాయకులు ఆర్. ఎ. ఆ శ్రీ, బిస్సా రాజగోపాలరావు, అల్లాడి అన్నపూర్ణమ్మ, మంచి చంగన్న, దత్తు తదితరులు గవర్నరును వరుసగా ఇంటర్వ్యూలు చేశారు.

---

## ఆంధ్రమంత్రివర్గం

( మొదటిపేజీ తరువాయి )

అయితే మంత్రివర్గం యీ క్రొత్తరాజధాని మంత్రివర్గమునుకూర్చి ఆలోచించవలసి వుంటుంది. విశాఖపట్టణం ఆంధ్రదేశంలోవున్న పట్టణాలన్నిటిలోకి పెద్దది. అన్ని హంగులూ వున్నాయి. అభివృద్ధికి ఎంతో అవకాశమున్నది. ఆంధ్రరాజధాని అయ్యేటట్టుంటే పదిపంవత్సరాల లోపుగానే అది ఒక మహానగరంగా నిలువగల గలుగుటలో సందేహించలేదు. మద్రాసులేని లోపాన్ని, విశాఖపట్టణంతప్ప మరో తెలుగు పట్టణం తీర్చలేదు.

కాని దీనికి ప్రతిపక్షాలు ఎంతవరకు ఆమోదించగలవో మనకు తెలియదు. ఈ విషయంలో మంత్రివర్గం యిదివరకు చేసిన పొరపాటునే తిరిగా చేస్తున్నది. రాజధాని, హైకోర్టు సమస్యలను పార్టీల, వ్యక్తుల ప్రతిష్ఠలకు, పట్టింపులకు మడిపెట్టకుండా పరిష్కరించుటకు ప్రయత్నించాలని యిదివరలో మేము హెచ్చరించాము. ప్రజాస్వామ్య పార్టీలన్నీ కలసి స్వేచ్ఛగా యీ విషయమై చర్చించి, సామరస్యపూర్వకంగా ఒకనిర్ణయం తీసుకోడం అవసరమనికూడా సూచించాము. కాని ఈమారు కూడా ప్రతిపక్షం సామరస్య మార్గంలో కాకుండా, పార్టీ పట్టింపుగానే తేల్చుకోవలసి వస్తూ కనబడుతుంది.

రాజధానిపై వివాదముండేది కర్నూలు - విజయవాడ మధ్యనే. పుత్తరాలు పెరిగివుండేది యీ రెండు వర్గాలమధ్యనే. మరొక పట్టణం కావాలని ఎవ్వరూ కోరడంలేదు, దానికొరకు ఆందోళన చేయడంలేదు. అందువల్ల ఎక్కడ ఏనిర్ణయమైనా ఆ రెండింటి మధ్య జరిగితేనే, ముందుముందు ఎలాంటి అపోహలకు అవకాశం లేకుండా పోతుంది. లేకుంటే పరస్పర అవిశ్వాసాలతో, ఎల్లప్పుడూ వివాదాలతో రాష్ట్రం శిథిలత్వం పొందుతుంది.

ఈ విశాఖ సూచనపైనా మరేదైనా ఎక్కువ పార్టీలతో సంప్రదించివుంటే బాగుండుంది. ఇటు రాయలసీమవారి పెద్దమనోరథం హైకోర్టును కర్నూలులో వుంచుకొని, అటు విజయవాడ వారిపై పగసాధించుటకో అన్నట్లుగా రాజధానిని విశాఖలో పెట్టాల్ప సంకల్పిస్తే మాత్రం దానిని ప్రతిపక్షాలు తప్పక ప్రతిఘటించగలవేమో! అందువల్ల అన్ని పార్టీలూ వున్నందువల్ల విశాఖను తాము రాజధానిగా ప్రతిపాదిస్తున్నామని మంత్రివర్గీయులు హృదయపూర్వకంగా భావిస్తే, ఆ విషయం యితర ప్రజాస్వామ్యవర్గాలకు నచ్చచెప్పుకోవచ్చు. ఇంకా తమ చిత్తశుద్ధిని ప్రతిపక్షాలు శంకించకుండా వుండాలంటే, హైకోర్టుకూడా విశాఖలోనే పెట్టుకోగలమనే మాటయిచ్చుటకుకూడా మంత్రివర్గీయులు వెనుకాడ కూడదు. అప్పుడు రాజధాని, హైకోర్టుకూడా విశాఖపట్టణంలో పెట్టుకోవలసి వుంటుందన్న మాట.

● తరువాయి 6 వ పేజీలో


భారత చలనచిత్ర పరిశ్రమకు
ఒక మణిహారం!
— విశాలాంధ్రలో 40 కేంద్రములలో —
నెల్లూరు శేష్‌మహలులో




★ విచిత్రమయిన కథ ★ వింతగొలుపు పాత్రలు
★ విభ్రాంతికలిగించు సన్నివేశాలు ★ వేడుకైన హాస్యం
★ నేత్రపర్వమైన ఫోటోగ్రఫి ★ శ్రవణానందకరమైనసంగీతం
★ ఆశ్చర్యకరమైన సెటింగులు ★ అద్భుతమైన పాత్రాలంకరణ

రసిక ప్రేక్షకులకు అపూర్వసత్కారం

డైరెక్టరు: కె. కామేశ్వరరావు బి. ఏ.
నిర్మాతలు: నాగిరెడ్డి — చక్రపాణి


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.